
విజయదశమి శుభాకాంక్షలు
ఆశ
అభినవ మాస పత్రిక
రూ. 15/-
అక్టోబరు 2012
విశ్వంభర
ప్రచురణ
రంజని స్వర్ణోత్సవాలు
నటి హేమాతో ఇంటర్వ్యూ

అనతికాలంలోనే అత్యధిక పాఠకాదరణ పొందిన ఏకైక మాసపత్రిక

# ఆశ

అభినవ మాస పత్రిక

సంపుటి 2 సంచిక 9 అక్టోబరు 2012





యస్.వెంకటేశులు

స్పెషల్ కరస్పాండెంట్

&

పబ్లిషర్

ఎడిటర్

కె. వేణుగోపాల్










## సీరియల్స్


| | | |
|---|---|---|
| రామాయణం | నాయుని కృష్ణమూర్తి | 06 |
| సౌతాంత్రిక | కృష్ణ కిషోర్ | 48 |


## కథలు


| | | |
|---|---|---|
| హృదయం నాకొద్దు | కోలపల్లి ఈశ్వర్ | 16 |
| మారెమ్మగుడి | సి.వేణు | 22 |
| సో.పి.యా | శాంతారాం సూరపు | 36 |
| మనీలో మానవత్వం | బిక్కి కృష్ణ | 40 |
| నా గురుతుగా.. | ఎస్ఎం సుభాని | 58 |


## స్పెషల్ ఫీచర్స్


| | | |
|---|---|---|
| పవిత్ర వృత్తి నర్సింగ్ | ఎస్.వెంకటేశులు | 13 |
| యమలోకంలో-భూలోకం | విశ్వామిత్ర మహర్షి | 30 |
| హేమాతో ఇంటర్వ్యూ | సంపాదకులు | 32 |
| సెక్స్& సైకాలజీ | డాక్టర్ వెంకట్ | 34 |
| కాశీ కబుర్లు | పిఎస్ఎమ్ లక్ష్మి | 44 |
| ఇది ఏ గుడి | బాల త్రిపురసుందరి | 52 |
| మాసఫలాలు | డా॥ సి.వి.బి.సుబ్రమణ్యం | 54 |


## శీర్షికలు

ఆశ బాలలు, క్విజ్, పదకేళి, కవితలు, సినిమా - పాట, సినిమా కబుర్లు, సింహరాశి లక్షణాలు, కాఫీ ముచ్చట్లు, సుత్తివేలు.., రంజని స్వర్ణోత్సవాలు, దసరా స్పెషల్









**E-MAGAZINE: WWW.KINIGE.COM**


**లేఖలు, రచనలు, వ్యాపార ప్రకటనలకు చిరునామా**

#. 203, Second Floor, Plot No:61,
Near: Nagarjuna School, Rajeev Nagar,
Yousufguda Post, Hyderabad-45,
Ph: 040-23836111.

E-mail : aashatelugu@gmail.com, Website : www.aashatelugu.com



సంవత్సర చందా
ప్రత్యేక సంచికలతో
రూ.200/- ఎంఓ ద్వారా
పంపండి

మార్కెటింగ్ - ఆనంద్ ఏజన్సీ, స్ట్రీట్ నెం.10, శివమెడికల్స్ పైన చిక్కడపల్లి, హైదరాబాద్.
సెల్ : 9848428516, 9848249695




ముఖ చిత్రం - తమన్నా


Publisher **S.VENKATESULU,** on behalf of **VISWAMBHARRA PUBLICATIONS.**, H.no.4-1852 Durga Nagar Colony, Greamspet, Chittoor-517002, **RNI No: 2012/40889**, Editor **K.VENUGOPAL.**Hyd Office :AASHA(monthly) H.No . 203, Plot No : 61, near : Nagarjuna high school, Rajeev Nagar, Yousufguda post, Hyderabad-45, **Phone No :** 040-23836111




## దీపావళి పోటీకి కవిత, కథానికలకు ఆహ్వానం

ఇతి వృత్తం సామాజిక దృక్పథం కలిగి ఉండాలి. కవిత 30 పంక్తులకు మించరాదు. కథానికైతే మూడు అరఠావులకు మించరాదు. వ్రాతకాని, టైపు ప్రతులనుగాని పంపవచ్చు. ఫోటోస్టాట్ కాపీలు పంపరాదు. రచన మీద రచయిత పేరు ఉండరాదు. హామీ పత్రం మీదే పేరు, చిరునామా రాయాలి. ఒకటి, రెండు, మూడు బహుమతులుంటాయి. బహుమతి రచనలు ప్రత్యేక పుస్తకంగా వస్తాయి. చివరి తేది 31/10/2012.

**వివరాలకు :** 09741407099, కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య

**చిరునామా:** అధ్యక్షులు, క.తె.ర.సం, నెం: 802,

9th 'B' Main,H.R.B.R 1st black, Kalyan Nagar, Banglore - 560043

### అభినందనలు

ఆశ పత్రిక సంపాదక, ప్రచురణ కర్తలు, పత్రికను సుందరంగా వసందైన శీర్షికలతో పరిమళింప చేస్తున్నందుకు అభినందనలు

**– వంగాగాలిరెడ్డి, సిద్దిపేట**

### ఆశ పత్రిక ఆశాజ్యోతిగా విరాజిల్లాలి

తెలుగువారి ఆశలకనుగుణంగా 'ఆశ' మాసపత్రిక అపురూపంగా ఉంది. మీ పత్రిక ప్రపంచంలోని తెలుగువారి కందరికి "ఆశా జ్యోతి"గా విరా జిల్లాలని ఆశిస్తూ..

**– శ్రీమతి శారదా రమేంద్ర, ఔరంగాబాద్**

### కథలన్నీ బాగున్నాయి

ఈ నెల ఆశ పత్రికలో దిద్దుబాటు, పలుకే బంగారమాయనా, కొమ్మదాసరి మొదలైన కథలు బాగున్నాయి. 'యమలోకంలో గాడిద' మాకు బాగా నవ్వు తెప్పించింది. సంపాదకీయం 'విషబీజాలు' ఆలోచింప చేసింది.

**– ఎం.సులక్షణ, విశాఖపట్నం**

### బొమ్మల కొలువు బాగుంది

ఆశలో బొమ్మల కొలువు సీరియల్ చాలా బాగుంది. గోపిని కరుణాకర్‌చేత తిరుపతి కొండ కథలు రాయించండి. కరుణాకర్ గారి బొమ్మలు, పీఎస్‌లక్ష్మి కాశీ ప్రయాణం ఉపయోగకరంగా ఉంది.

**–గుగ్గిలం శ్రీహరి, వేటపాలెం, ప్రకాశం**

### హ్యాట్సాఫ్ సెప్టెంబర్ సంపాదకీయం

సమాజానికి మేలు చేయకుంటే పోనీ కనీసం చెడు చేయకుండా ఉండలేమా అంటూ సినిమా వర్గాన్ని ఆలోచింప చేసే సంపాదకీయం చాలా బాగుంది. సినారెగారి ఆనవాళ్లు కవిత, పలుకే బంగారమాయెన కథ, జాషువా గురించిన వ్యాసం, సర్వేపల్లి గురించిన విషయాలు ఎంతో బాగున్నాయి.

**–వేగినూకరాజు, విశాఖపట్నం**

### శుభాకరరావు పదకేళి ఆనందకేళిగా ఉంది

ప్రతి నెల పదకేళి ఆనందకేళిగా అలరారు తోంది. సెప్టెంబర్ ఆశ షడ్రసోపేతంగా ఉంది. 'దిద్దుబాటు' కథ బాగుంది. అలాగే 'ప్రణయ కావ్యం' కథ బాగుంది.

**–డా॥ శివభూషణం, కర్నూలు**

### ఆశ ఆశయాలు నెరవేరాలని కోరుతున్నాను

జూలై నెల చీరల పోటీలో నన్ను విజేతగా ప్రకటించి, నాకు చీరను అందించిన న్యూ మదన్ క్రియేషన్ వారికి, ఆశ పత్రికకి ధన్యవాదాలు. శ్రావణమాసం శుక్రవారం నా పుట్టిన రోజు నాడు ఆశ పంపిన చీరను కట్టుకున్నాను. 'ఆశ పత్రిక ఆడపడుచుకి చీర పెట్టిందని' భావించాను. చీర చాలా బాగుందని మా వారంటే ఎంతో ఆనందించాను. ఆశ పత్రిక ఆశయాలు నెరవేరాలని వరలక్ష్మీదేవిని ప్రార్థిస్తున్నాను.

**–ఎస్.విజయలక్ష్మి, హౌరా**

### సమాజాన్ని చెడగొట్టే సినిమాలు తీయొద్దు

ఈ నెల సంపాదకీయంలో సమాజాన్ని చెడగొట్టే సినిమాలు తీయొద్దని గురువు, తల్లిదండ్రులు దైవంతో సమానమని చెప్పిన విషయాలు ఆలోచింపచేశాయి. సంపాదకులకి అభినందనలు.

**– సుందరయ్య, హైదరాబాద్**

### ఆశ పత్రికను ఆసాంతం చదివిస్తున్న క్విజ్

ఆశ క్విజ్ పూర్తి చేయాలంటే పత్రికను పదకొండుసార్లు పాఠకులు చదివేలా చేస్తున్న సంపాదకుల ఆలోచన సూపర్బ్!. ప్రతి నెలా సంపాదకీయం వెలకట్టలేని విధంగా ఉంది. ఆశకు విజయదశమి శుభాకాంక్షలు.

**–బచ్చు సత్యనారాయణ, కొత్తగూడెం**

### సెప్టెంబర్ ఆశలో అన్నీ బాగున్నాయి

ఈ నెల గురువుల గొప్పతనం గురించిన సంపాదకీయం, యమలోకంలో భూలోకం శీర్షిక, సహస్ర లింగాలు, హైదరాబాద్ పొడుపు కథలు, ధర్మదేవత కథ, కాశీ ప్రయాణం విశేషాలు, మౌనశ్రీ మల్లిక్ ఇంటర్వ్యూ అన్నీ చాలా బాగున్నాయి.

**–అన్నదాత దయాకర్, నెల్లూరు**

### మోతగాడు కవిత బాగుంది

ఆగస్టు నెల ఆశ మమ్మల్ని ఎంతగానో అలరించింది. ముఖ్యంగా సంపాదకీయం, మోతగాడు కవిత ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**–కరణం శివానందరావు, బెంగళూరు**

### నమిత కుర్రాళ్లను వెర్రెక్కిస్తోంది

సెప్టెంబర్ ఆశలో ఇలియానా ముఖచిత్రం హృద్యంగా ఉంది. మధ్యపేజీలో నమిత ఫొటో కుర్రాళ్లను వెర్రెక్కిస్తోంది. జాషువా గురించిన విషయాలు,సర్వేపల్లి గారి విషయాలు తెలిసినందుకు ఆనందంగా ఉంది. ఆశకు నా అభినందనలు.

**–వాస్తు రామచంద్ర, నెల్లూరు**

### 'విషబీజాలు నాటడమెందుకు' సంపాదకీయం ఆలోచింపచేసింది

ఆశ సెప్టెంబర్ సంచిక అద్భుతంగా ఆకట్టుకొంది. ఈ నెల సంపాదకీయం 'విషబీజాలు నాటడమెందుకు' ఆలోచనాత్మకంగా ఉంది. తల్లి, తండ్రి, గురువుల గొప్పతనాన్ని తెలియజేసింది.

**– ఈ వేమన, శ్రీకాకుళం**

### యమలోకంలో భూలోకం బాగుంది

ఈ మాసంలో యమలోకంలో భూలోకం శీర్షికలో గాడిద చాలా విషయాలు విమర్శనాత్మక వాస్తవాన్ని వివరించింది. ప్రణయకావ్యం కథ, కవితలు బాగున్నాయి.

**– బిక్కునూరి రాజేశ్వర్, పొన్కల్**

## సంపాదకీయం

# కాకుల హంగామా అధికమయింది..

లోకంలో కాకుల హంగామా అధికమయింది. వీటికి ఆకలి ఎక్కువే. అరుపులూ ఎక్కువే. వీటి గూటిలో విధిలేక పుట్టిన కోకిలల బతుకులే దుర్భరంగా తయారయ్యాయి.

సమాజమనేది మనముందున్న అద్దం లాంటిది. అందులో నిత్యం మనమూ, మనం చేసే పనులు ప్రతిబింబిస్తూనే ఉంటాయి. మనమే సరిగా గమనించం, గమనిస్తే మన స్వరూపమేమిటో మనకర్థమవుతుంది. కొంతమంది అర్థమైనా, కావాలనే 'కళ్లుమూసుకుని పిల్లిపాలు తాగినట్లు' ప్రవర్తిస్తుంటారు. పైగా సమాజమే నన్ను ఇలా తయారు చేసిందని బుకాయిస్తుంటారు. సమాజాన్ని కాదని అందులో భాగస్తుడు కాలేడని ఆలోచించరు వీళ్లు.



నీవు మంచి చేసినా, చెడు చేసినా వాటి ఫలితాలు మాత్రం నీడలా నీవెంటే వెంబడిస్తాయి. నీవు మంచిచేసి మరణించినా, ఆ మంచి తాలూకూ అభినందనలు నీకు రాక తప్పవు. నీవు చెడు చేసి అడవిలో దాక్కున్నా శిక్షలు అనుభవించక తప్పదన్న నిజాన్ని గ్రహించరు వీళ్లు.

అయితే నేను చేసిన మంచి పనికి వెంటనే సమాజం నుండి గుర్తింపు రావాలనుకోవడం అత్యాశే అవుతుంది. దానికి్కాస్త సమయం పడుతుంది. అంత వరకు ఓపిక పట్టాలి. ఫలితం రావాలంటే పంట పండాలికదా! పైగా పనులు చేయడమే మన ధర్మంగా భావించాలని, కేవలం ప్రతిఫలం కోసమే పనులు చేయకూడదని ఆర్యోక్తి. ఈ మాత్రం ఓపిక, విచక్షణ లేని కొందరు - ప్రతిభావంతులకి గుర్తింపు వచ్చిందని అసూయతో ఏడుస్తుంటారు. వారు తనకంటే గొప్పవారు కాదని, వారిని గుర్తించడం అన్యాయమని ద్వేషిస్తూ వారి ముందు 'హనుమంతుని ముందు కుప్పిగంతులు వేసినట్లు' ప్రవర్తించి అభాసుపాలవుతుంటారు.

ఇంకొంత మంది ప్రబుద్ధులుంటారు. వీరు 'చెప్పేది శ్రీరంగనీతులు, చేసేవి చెత్త పనులు' ఇలాంటి వారు వీళ్లని వీళ్ళే పొగుడుకుంటు 'అల్పుడిపుడు పల్కు ఆడంబరముగా' అన్నట్లు ప్రవర్తిస్తుంటారు. వీళ్లకి మనం దూరంగా ఉండకపోతే వీడి బుర్రలోని చెత్తనంతా మన బుర్రలోవేసి మన తలని చెత్తబుట్టగా మారుస్తారు.

మరికొంత మంది పెద్ద మనుష్యులున్నారు. వీళ్లు పిల్లిక్కూడా బిక్షం పెట్టరు. పిసినారులు, పరమస్వార్థపరులు. ఎప్పుడూ ఎదుటివారిని ఎలా ఉపయోగించుకుందామా అని ఆలోచిస్తుంటారు. 'మా ఇంటి కొస్తే ఏం తెస్తావ్? మీ ఇంటికొస్తే ఏం ఇస్తావ్?' అనే రకం వీళ్లది. ఇది కరుడుకట్టిన స్వార్థపు జాతి. ఇదే నిజమైన అంటరాని జాతి. వీళ్లకు దూరంగా ఉండక తప్పదు.

ప్రతి విషయంలోను అతి డామినేషన్, అతి తెలివి, అత్యాశ కలిగి విర్రవీగే కక్కుర్తి జాతి మరొకటుంది. వీళ్లు అనుకున్నట్లే జరగాలని పట్టుపడతారు. అన్నింటిలోనూ మేమే అధికులమని చెప్పుకొంటుంటారు. అంతామాకే తెలుసని వాగుతుంటారు. ఇలాంటి వారిని 'బురద పందిని చూసినట్లు' చూసి వైదొలగి తప్పించుకుపోవాలి. లేకపోతే వారి బురదను మనకు పూసి 'వాళ్లలో ఒకరు'గా కలుపుకుంటారు.

ఇంకొందరు పరాన్న జీవులున్నారు. వీళ్లు మంచి వాళ్ల మీదపడి వాళ్లనీ బ్రతకనీక, వీళ్లు సక్రమంగా బ్రతక్క - మన సమయాన్ని, జీవితాన్ని వృథా చేస్తుంటారు. 'అంతా నాకే తెలుసని' ప్రగల్బాలు పలికే జాతన్నమాట. వీళ్లనే ఉత్తర కుమార జాతి, ఈతరాని జాతి అని కూడా అంటారు. వీళ్లని నమ్ముకుంటే వాళ్లతో పాటు మనల్ని కూడా ముంచేస్తారు.

ఇలా నేటి సమాజంలో అల్పులు, అసూయగ్రస్తులు, స్వార్థపరులు, అధికులమని విర్రవీగేవాళ్లు, పనికిమాలిన వాళ్లు, చేతగాని వాళ్లు మన చుట్టూ చేరి కాకులుగా మారి ముక్కులతో పొడుస్తూ.. కాళ్లతో తంతూ.. నోళ్లతో అరుస్తూ చిరాకు పుట్టిస్తున్నారు. కనుక కాకి గూటిలో కోకిల లాగా అతి జాగ్రత్తగా మసులుతూ సమయాసన్నం కాగానే వారి బారీ నుండి బయటపడాలి. బయటపడి మనదైన బ్రతుకు మనం బతకాలి. మన జీవితాన్ని సుసంపన్నం చేసుకోవాలి. మన జన్మను అర్థవంతంగా సార్థకం చేసుకోవాలి.

venukgopal67@gmail.com

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1208](http://kinige.com/kbook.php?id=1208)**

* * *

**Read other issues of Aasha Magazine@**

**[http://kinige.com/kbrowse.php?via=author&id=275](http://kinige.com/kbrowse.php?via=author&id=275)**